క్లుప్తంగా

తల్లిపాలతో పాటు అదనపు ఆహారాన్ని అందించాలి



మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ

మిర్యాలగూడ టౌన్: పిల్లలకు ఆరు నెలలు తల్లిపాలతో పాటు మరో ఆరు నెలల పాటు అదనపు ఆహారాన్ని అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సీహెచ్ పద్మ అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురం సెక్టార్‌లో గర్భిణులు, బాలింతలకు కాంప్లిమెంటరీ ఫీడింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు విజయ, గౌసియా, నజీమా, శేషమణి, మోహరాజ్, షబానా, షాహిన్ ఉన్నారు.

అంగన్‌వాడీల్లో ఆటపాటల ద్వారా విద్య

అడవిదేవులపల్లి: అంగన్‌వాడీల్లో పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యను అందించడం జరుగుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి తెలిపారు. బుధవారం అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పేరెంట్స్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, హెల్పర్ మట్టయ్య ఉన్నారు.

వసతి గృహాల్లో సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడ: రాష్ట్ర వ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వసతి గృహాల్లోని సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యయాదవ్, మాలమహానాడు విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని వసతి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో శ్రీకాంత్, వంశీ, భానుప్రసాద్, జాని, రాజేష్, సాయిగౌడ్, శ్రీనివాస్, మహేష్, వెక్షిత్, లింగయ్య, రామకృష్ణ, శంకర్, రాము, సైదా, రమేష్, ప్రసాద్, విజయ్ పాల్గొన్నారు.

భక్తిభావం అలవర్చుకోవాలి

త్రిపురారం: భక్తిభావాన్ని అలవర్చుకోవాలని నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి అన్నారు. బుధవారం త్రిపురారం మండల కేంద్రంలోని రామాలయంలో శ్రీ కోదండరామ చంద్రస్వామి భజన గురువు రాయవరపు రామ్మూర్తిని సన్మానించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ రామ్మూర్తి వివిధ గ్రామాల్లో భజన బృందాలను తయారు చేసి పుణ్య క్షేత్రాల్లో భజనలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. అనంతరం భజన బృందం సభ్యులు నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ప్రతాప్, సరిత, పార్వతమ్మ, నాగయ్య, సుమిత్ర, లక్ష్మీకాంతం, కనకమ్మ, రమణమ్మ, కౌసల్య, రాంరెడ్డి, లచ్చయ్య, వస్త్రాం, శ్రీను పాల్గొన్నారు.

పోషకాహార కిట్ల పంపిణీ

గుర్రంపోడు: క్షయ రోగులకు పోషకాహార కిట్లు పంపిణీ చేస్తున్నట్లు లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ తీగల మోహన్‌రావు తెలిపారు. బుధవారం గుర్రంపోడు పీహెచ్‌సీలో 25 మంది రోగులకు పోషకాహార కిట్లను పంపిణీ చేసి మాట్లాడారు. జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ కల్యాణ చక్రవర్తి మాట్లాడుతూ టీబీ రోగులకు లయన్స్‌క్లబ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ గ్రేటర్ అధ్యక్షుడు వున్న శ్రీశైలం, గెలాక్సీ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సిరిగిరి శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి మారెడ్డి వెంకట్‌రెడ్డి, వద్దిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, వైద్యాధికారి భవాని తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో వాసవీ, వనిత క్లబ్‌లు

మిర్యాలగూడ టౌన్: సామాజిక సేవా కార్యక్రమాల్లో వాసవీ, వనిత, కుసుమాంబ క్లబ్‌లు ఎప్పుడూ ముందుంటాయని ఆ క్లబ్ రీజినల్ సెక్రటరీ తిరునగరు పద్మావతి, రీజినల్ ఎక్స్‌టెన్షన్ చైర్మన్ వీరవెల్లి పద్మావతి, జోన్ చైర్మన్ భువనగిరి లావణ్య అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని తాళ్లగడ్డ ప్రాథమిక పాఠశాలలో వాసవీ, వనిత, కుసుమాంబ క్లబ్‌ల ఆధ్వర్యంలో వాసవీ క్లబ్ వ్యవస్థాపకుడు కేసీ గుప్తా జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సారయ్య, హరినాయక్, హుస్సేన్, జానకమ్మ, ధనలక్ష్మి, అరుణలను సన్మానించారు. కార్యక్రమంలో ఆయా క్లబ్‌ల అధ్యక్ష, కార్యదర్శులు కొప్పురావూరి రమాదేవి, గుండా లక్ష్మి, ఉషాబాల, గుంటూరు అనిత, తల్లం పుష్పావతి, గుంటూరు పద్మ, లత తదితరులున్నారు.

ఐలమ్మ వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి

మిర్యాలగూడ టౌన్: చాకలి ఐలమ్మ వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతో పాటు ట్యాంక్ బండ్‌పై విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రజక సంఘం పట్టణ అధ్యక్షుడు ఎర్రబెల్లి దుర్గయ్య కోరారు. బుధవారం మిర్యాలగూడ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వెంకన్న, జానపాటి రవి, సలికలపురం యాదగిరి, కుమ్మరికుంట్ల సుధాకర్, తుపాకుల తుకారం, ఎర్రబెల్లి నాగేశ్వర్, పగిళ్ల కళ్యాణ్, గుండెపురి సత్యనారాయణ, బాలకృష్ణ పాల్గొన్నారు.

పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు

మిర్యాలగూడ, దేవరకొండ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లోని పలు పాఠశాలల్లో బుధవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణలతో సందడి చేశారు. ఉట్టి కొట్టేందుకు ఆసక్తి చూపారు. అదేవిధంగా స్కూళ్లల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



మిర్యాలగూడ టౌన్: అభ్యాస్ ప్రైమరీ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు



హాలియా పబ్లిక్ స్కూల్‌లో నృత్యాలు చేస్తున్న విద్యార్థులు



హాలియాలోని న్యూకిడ్స్ స్కూల్‌లో వివిధ వేషధారణలో చిన్నారులు



కొండమల్లేపల్లి: రెయిన్ బో పాఠశాలలో శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలో విద్యార్థులు



మిర్యాలగూడ అర్బన్: శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో డాహిల్ హైస్కూల్ విద్యార్థులు



చింతపల్లి: మాల్ వెంకటేశ్వరనగర్‌లో ఉట్టి కొడుతున్న చిన్నారులు



నాగార్జునసాగర్: రాధాకృష్ణ వేషధారణలో బాల బాలికలు



మిర్యాలగూడ టౌన్: నవజీవన్ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు



మిర్యాలగూడ: గోపిక, కృష్ణుడి వేషధారణలో చిన్నారులు



దేవరకొండ: లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకల్లో విద్యార్థులు

సాదాసీదాగా జనరల్ బాడీ సమావేశం

నిడమనూరు: ఎంపీపీ బొల్లం జయమ్మ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన నిడమనూరు మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. మిషన్ భగీరథ నీరు గ్రామాలకు చేరడం లేదని పలువురు సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. రాత్రిళ్లు విద్యుత్ సరఫరా నిలిచిపోతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమావేశాల్లో ఎన్ని సార్లు ప్రశ్నించినా అధికారులు అదే తీరుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఎంపీపీ జయమ్మ, జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరి కోరారు. కాగా.. 14 మంది ఎంపీటీసీలకు ఆరుగురు, 29 మంది సర్పంచ్‌లకు ఆరుగురు హాజరయ్యారు. సమావేశంలో ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, ఎంపీటీసీలు యాదయ్య, విశ్వనాథుల రాణి, సతీష్, కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కే సలీం, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరీ

పులిచర్లను మండలం చేయాలి

పెద్దవూర: మండలంలోని పులిచర్ల గ్రామపంచాయతీని మండలం చేయాలని పులిచర్ల మండల సాధన సమితి చైర్మన్ దేవసాని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం పెద్దవూర మండలంలోని కోమటికుంట తండాలో మండల ఆవశ్యకతపై ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిలపక్ష పార్టీలతో పాటు పెద్దవూర, పీఏపల్లి మండలాలకు చెందిన 13 మంది సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నిరవధిక సమ్మెలో పాల్గొంటున్నట్లు తెలిపారు. పులిచర్లను మండలంగా ఏర్పాటు చేయాలని 13 గ్రామ పంచాయతీలు తీర్మానం చేశాయని, ఈ విషయాన్ని ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులకు తెలిపామని పేర్కొన్నారు. కార్యక్రమంలో లింగారెడ్డి, బాలాజీ, రవినాయక్, సత్యనారాయణ, లక్ష్మణ్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న గ్రామస్తులు

పథకాలు అర్హులకు అందించడంలో ప్రభుత్వం విఫలం

మిర్యాలగూడ: సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందించడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం మండల కార్యదర్శి మాలోతు వినోద్‌నాయక్ ఆరోపించారు. బుధవారం దామరచర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు, బీసీలకు ఆర్థిక సాయం, గృహలక్ష్మి వంటి పథకాలు కేవలం అధికార పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలకే అందుతున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో పాపానాయక్, ఎర్రనాయక్, దయానంద్, బాలసైదులు, కోటిరెడ్డి, ఖాజా మోహిద్దీన్, శ్రీను, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధరలను నియంత్రించాలి

మాడుగులపల్లి: నిత్యావసరాల ధరల పెరుగుదలను నిరసిస్తూ బుధవారం మాడుగులపల్లి మండల కేంద్రంతోపాటు ఇందుగుల గ్రామంలో సీపీఎం నాయకులు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి శ్రీకర్, ఇందుగుల సర్పంచ్ కన్నయ్య తదితరులున్నారు.

సభను జయప్రదం చేయాలి

హాలియా: హైదరాబాద్‌లోని టీఎన్‌జీఓస్ భవనంలో గురువారం నిర్వహించనున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకుడు తెలంగాణ సత్యం కోరారు. బుధవారం హాలియా పట్టణంలో ఆత్మగౌరవ సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పద్మ, శ్రీలత తదితరులున్నారు.

దేవరకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ: దేవరకొండ మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు. బుధవారం మున్సిపాలిటీలోని 15వ వార్డులో రూ.10లక్షలతో ఏర్పాటు చేయనున్న పార్క్ పనులు, రూ.8లక్షలతో చేపట్టనున్న ఓపెన్ జిమ్, 1వ వార్డు నుంచి 20వ వార్డు వరకు రూ.50లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్ల మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, వైస్ చైర్మన్ రహత్‌అలీ, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి రూ.67కోట్లు మంజూరు

దేవరకొండ నియోజకవర్గ పరిధిలో రోడ్ల నిర్మాణానికి గాను రూ.67కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు. బుధవారం దేవరకొండలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో మారుపాకుల సురేష్‌గౌడ్, రహత్‌అలీ, శ్రీనివాస్‌గౌడ్, సామల రవి, వేముల రాజు, శ్రీను నాయక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

- సాగర్ ఎమ్మెల్యే భగత్

హాలియా: బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవారం హాలియా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గుర్రంపోడు మండలంలోని కాచారం, శాఖాజీపురం, కొనాయిగూడెం గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు ఆయన సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ వజ్జ ధనంజయ్య, కంచర్ల శ్రీవాణి, మాజీ సర్పంచ్ కొమ్ము రామలింగం, సీనియర్ నాయకులు తరి వెంకటయ్య, ఉప సర్పంచ్ గిరి సతీష్, బోడ సురేష్, గ్రామశాఖ అధ్యక్షుడు ఎండీ ఖాసీం, పూల సహదేవ్, కుంచపు శంకర్, గోగుల బుచ్చయ్య, కరుణాకర్, నల్ల శంకర్, లాలయ్య, జనార్దన్ తదితరులు ఉన్నారు.



బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భగత్

విద్యార్థినుల ఆత్మహత్యపై విచారణ జరిపించాలి



మిర్యాలగూడలో నిరసన తెలుపుతున్న నాయకులు

దేవరకొండ: నల్లగొండలో ఇద్దరు విద్యార్థినుల ఆత్మహత్యకు కారణమైన వారిని చట్టరీత్యా శిక్షించాలని ఎస్‌ఎఫ్‌ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం దేవరకొండలో ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు రమావత్ లక్ష్మణ్, రాహుల్, దేవేందర్, గౌతమ్, నరేందర్, మనోజ్, తదితరులున్నారు.

విద్యార్థులతో కలిసి ధర్నా..

మిర్యాలగూడ: నల్లగొండ పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థినుల ఆత్మహత్యలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని ఎస్‌ఎఫ్‌ఐ మండల కార్యదర్శి వీరన్ననాయక్ అన్నారు. బుధవారం దామరచర్ల మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో అశోక్, మనోహర్, శ్రీను, చంటి, మహేష్, మల్లేశ్వరి, శ్రీహర్షిణి, శిరీష, మాధవి, అనిత, ఉమ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్: నల్లగొండ పట్టణంలోని ఉమెన్స్ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినుల ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ సభ్యురాలు ప్రసన్న, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలెబోయిన వరలక్ష్మి డిమాండ్ చేశారు. బుధవారం ఎస్‌ఎఫ్‌ఐ, ఐద్వా ఆధ్వర్యంలో మిర్యాలగూడలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర సైదానాయక్, జగన్‌నాయక్, వీరన్న, సుమాన్, వినయ్, వంశీ, తరుణ్, నాగపుష్ప, సమీర్, రవి తదితరులున్నారు.

సమగ్ర విచారణ జరిపించాలి

కొండమల్లేపల్లి: ఉమెన్స్ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినుల ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్‌నాయక్ బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

విద్యుత్ సరఫరా సరిగా జరగడం లేదని సర్పంచ్‌ల ఆగ్రహం

మిర్యాలగూడ: పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ అమరావతి సైదులు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌నగర్ సర్పంచ్ భోగవెల్లి వెంకటరమణచౌదరి మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్ సరఫరా సరిగా జరగడం లేదని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బి.అన్నారం గ్రామానికి మిర్యాలగూడ సెక్షన్ ద్వారా విద్యుత్ సరఫరా చేయాలని సర్పంచ్ వీరారెడ్డి పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి అన్నారు. సమావేశంలో తహసీల్దార్ హరిబాబు, పీఏసీఎస్ చైర్మన్ రామకృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ సైదులు

నోముల భగత్‌పై అసత్య ఆరోపణలు చేయడం తగదు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ఎమ్మెల్యే నోముల భగత్‌పై అసత్య ఆరోపణలు చేయడం తగదని ఎంపీపీ ఆంగోతు భగవాన్‌నాయక్‌ను ఆయన తల్లి రంగుండ్ల ఎంపీటీసీ ఆంగోతు ఆమ్లీలచ్చీరాం నాయక్ సూచించారు. బుధవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. నాటి ఎమ్మెల్యే నర్సింహయ్య భగవాన్‌నాయక్‌ను గుర్తించి పార్టీలోకి తీసుకువచ్చి ఎంపీపీ పదవిని కట్టబెట్టినా విశ్వాసం లేదని ఆరోపించారు. సమావేశంలో నాగయ్య, కాశయ్య, భార్గవి, సుజాత, రాకేష్, స్వాతి, తిరుమల్, బిచ్చా, రమేష్ పాల్గొన్నారు.

ఓటరు నమోదుకు నాయకులు సహకరించాలి



మాట్లాడుతున్న ఆర్డీఓ చెన్నయ్య

మిర్యాలగూడ: యువత ఓటు హక్కుకు నమోదు చేసుకునేలా రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని ఆర్డీఓ చెన్నయ్య కోరారు. బుధవారం మిర్యాలగూడలోని తన కార్యాలయంలో ఆయా రాజకీయ పార్టీలతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా జూలై నుంచి ఇప్పటివరకు 11,496 దరఖాస్తులు రాగా అందులో 4,758 దరఖాస్తులు బీఎల్‌ఓల దగ్గర ఉన్నాయని తెలిపారు. 677 దరఖాస్తులు తహసీల్దార్, 116 దరఖాస్తులు ఆర్డీఓ కార్యాలయం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. 609 ఓట్లు డబుల్ ఓట్లుగా గుర్తించి వాటిని తొలగించినట్లు చెప్పారు. 385 దరఖాస్తులు సవరణల కోసం వచ్చాయని తెలిపారు.

ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలి

మిర్యాలగూడ టౌన్: 2023 జనవరి 1 వరకు 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఈ నెల 19 వరకు ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ హరిబాబు అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని ఆర్యవైశ్య సమాజ మందిరంలో నిర్వహించిన బీఎల్‌ఓల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరు నమోదు ప్రక్రియ పడక్బందీగా ఉండాలని సూచించారు. మిర్యాలగూడ పట్టణం, మండలంలో జూలై 16 నుంచి ఇప్పటి వరకు 5,898 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. సమావేశంలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ కల్పన రవీందర్, ఆర్డీఓ కార్యాలయం డిప్యూటీ తహసీల్దార్ హాజీ, సీనియర్ అసిస్టెంట్లు సందీప్, జానీ షరీఫ్ తదితరులున్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

దేవరకొండ: మధ్యాహ్న భోజన వంట కార్మికుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన దేవరకొండ ఎంఈఓ మాతృనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. వారిలో జంగమ్మ, మల్లయ్య, ఝాన్సీ, ధనలక్ష్మి, సంతోష, శోభారాణి తదితరులున్నారు.

జలసంరక్షణలో తెలంగాణ అగ్రగామి

- ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

నాగార్జునసాగర్: జలసంరక్షణతో పాటు నీటి వినియోగంలో తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలిపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కుతుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర జల మంత్రిత్వశాఖ, నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ, సీడబ్ల్యూసీ ఇరిగేషన్, నీటి పరిరక్షణ, దాని ఆవశ్యకత తదితర అంశాలపై విద్యార్థులు, ప్రజల్లో అవగాహన పెంచేందుకు సీడబ్ల్యూసీ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ విజయవిహార్‌లోని సమావేశమందిరంలో బుధవారం సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంసీ కోటిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయతో మైనర్, మీడియం, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, ట్యాంకులు చెరువులకు అనుసంధానం కావడంతో నీటి లభ్యత గణనీయంగా పెరిగిందన్నారు. నీటి పరిరక్షణ సెమినార్‌ను రైతుల మధ్య జరిపితే నీటి పొదుపుపై రైతులకు అవగాహన కలిగేదని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ డైరెక్టర్ ఆర్.తంగమని, కృష్ణానది కోఆర్డినేటర్ సర్కిల్ డైరెక్టర్ బైరి శ్రీనివాస్, డైరెక్టర్ రమేష్ కుమార్, సాగర్‌డ్యాం ఎస్‌ఈ నాగేశ్వర్‌రావు, డ్యాం గేట్స్ డీఈ పరమేశ్, సీడబ్ల్యూసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నీటి పరిరక్షణపై మంగళవారం విద్యార్థులకు నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా నందికొండలోని కాలనీలలో వాటర్ మార్చ్ నిర్వహించి విద్యార్థులకు తాగునీటి సరఫరాపై అవగాహన కల్పించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

మిర్యాలగూడను జిల్లా చేయాలి

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడను జిల్లాగా ప్రకటించాలని మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎన్‌ఎస్‌పీ అతిథి గృహంలో వివిధ సంఘాలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మిర్యాలగూడ, నాగార్జునసాగర్ నియోజకవర్గాలను కలుపుతూ మిర్యాలగూడను జిల్లాగా ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సాధన సమితి సభ్యులు రాజు, మట్టయ్య, కుతుబుద్దీన్, రాము, సైదులు, శ్రీనివాస్, దశరథనాయక్, నాగరాజు, కాశీ, కిరణ్, భరత్, వెంకన్న పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రేపాల శ్రీనివాస్

స్టాలిన్ వ్యాఖ్యలకు నిరసనగా పిండ ప్రదానం



స్టాలిన్ చిత్రపటానికి పిండ ప్రదానం చేస్తున్న వాస్తు సిద్ధాంతి సత్యనారాయణ

మిర్యాలగూడ టౌన్: సనాతన ధర్మంపై తమిళనాడుకు చెందిన మంత్రి ఉదయ్‌నిధి స్టాలిన్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం మిర్యాలగూడలోని పందిర్లపల్లి చెరువు వద్ద వాస్తు సిద్ధాంతి మామిడి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పిండ ప్రదానం చేశారు. సత్యనారాయణ మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని ఆచరిస్తున్న వారి మనోభావాలను దెబ్బతీసేలా స్టాలిన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు.

స్టాలిన్ దిష్టిబొమ్మ దహనం

చింతపల్లి: ఉదయనిధి స్టాలిన్ సనాతన హిందూ ధర్మంపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం చింతపల్లి ఎక్స్‌రోడ్డు వద్ద భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటాన్ని దహనం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, నాయకులు కుకుడపు రామకృష్ణ, ప్రసాద్, ప్రదీప్, వెన్నం శేఖర్, సముద్రాల నగేశ్, పిల్లి వెంకన్న, ఉప్పల యాదయ్య, వెంకటరమణ, చెన్నయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అప్రమత్తంగా ఉండాలి

దేవరకొండ: భారీ వర్షాల నేపథ్యంలో మున్సిపల్ సిబ్బంది, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య అన్నారు. బుధవారం దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలో వార్డు అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

రిజర్వేషన్లపై 50శాతం పరిమితిని తొలగించాలి

మిర్యాలగూడ టౌన్: రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగించాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు కోరారు. ఈమేరకు బుధవారం మిర్యాలగూడలోని సాగర్ రోడ్డులో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ మాట్లాడుతూ ఈనెల 18 నుంచి 22వ తేదీ వరకు ప్రత్యేక పార్లమెంటరీ సమావేశాలు జరుగుతున్నందున ఇతర వెనుకబడిన కులాలకు రిజర్వేషన్లు కల్పించడానికి వీలుగా కోటాను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, గుండెబోయిన నాగేశ్వర్‌రావు యాదవ్, జానపాటి రవి, గూడపూరి సత్యనారాయణ, నాగేశ్వర్‌రావు, సంజీవ్, సతీష్ తదితరులున్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

చింతపల్లి: ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని యూఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పరుశురాం కోరారు. చింతపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్‌లో నూతన కమిటీలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో దేవరకొండ డివిజన్ నాయకుడు సుభాన్, బాలాజీనాయక్, గోవర్ధన్, బాబా, ఇమ్రాన్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలు అందించాలి

మిర్యాలగూడ అర్బన్: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బావండ్ల పాండు అన్నారు. ఈమేరకు బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని రవీంద్రనగర్, ప్రకాశ్‌నగర్ కాలనీలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దేశిరాంనాయక్, ఉర్మిల, జానయ్య, మల్లారెడ్డి, అంకయ్య, రాములు, లక్ష్మమ్మ, వెంకటయ్య, బుచ్చయ్య, లింగమ్మ పాల్గొన్నారు.

అర్హులకు పథకాలు అందించాలి

వేములపల్లి: అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రెమడాల భిక్షం అన్నారు. బుధవారం వేములపల్లి మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎల్లయ్య, శ్రీరాములు, దాసు, అంజమ్మ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో రక్తహీనత దూరం

వేములపల్లి: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా రక్తహీనత నుంచి బయటపడొచ్చని మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ వీణ అన్నారు. పోషకాహార వారోత్సవంలో భాగంగా బుధవారం వేములపల్లి మండలంలోని సల్కునూరు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు ఉమాదేవి, శిల్ప, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

గుర్రంపోడు: మండలంలోని పలు గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఎం మండల కార్యదర్శి వనమాల కామేశ్వర్ కోరారు. ఈ మేరకు బుధవారం నల్లగొండ ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

ఎంపీపీకి వినతి

కొండమల్లేపల్లి: మండలంలోని దేవత్‌పల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ఆలిండియా స్టూడెంట్ సోషల్ సర్వీస్ (ఏఐఎస్‌ఎస్) కొండమల్లేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వారిలో ఎంపీటీసీ రాణిరాజు నాయక్, రాఘవేంద్ర, అజయ్, వర్ధన్ ఉన్నారు.